# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

బుధవారం 30-07-2025 పేజీలు : 9




## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా - వైద్య సిబ్బంది సమయపాలన పాటించాల్సిందే..
- పని వేళలు పాటించని వైద్య సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- కాపుల కనపర్తి పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారదా

సంగెం,జూలై29(ప్రజాజ్యోతి): ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని,వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు. మంగళవారం రోజున మండలంలోని కాపులకనపర్తి ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రంను సందర్శించారు.అనంతరం డాక్టర్స్ ఏఎన్ఎం విధులకు ఆలస్యంగా రావడం పై ఆగ్రహం వ్యక్తం చేసి,పీహెచ్సీలో గడువు తీరిన మందులు ఉండడం పట్ల డాక్టర్ పై చర్యలు తీసుకోవలసిందిగా డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు ను ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు ఇతర సిబ్బంది నిర్ణీత పని వేళలు పాటించకపోవడంపై కలెక్టర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ.ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు,రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా,సిబ్బంది స్నేహపూర్వ కంగా మెలిగారా వంటి అంశాల పై ఆరా తిశారు.

9 లో..

6 లో..

## ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా

# బయో డిగ్రేబుల్ సంచులు

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- 59వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో శానిటేషన్ పరిశీలన
- వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అవగాహన ర్యాలీ

మిగతా 2లో...




## ఎరువుల షాపులు, గోదాముల

# ఆకస్మిక తనిఖీ

**ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

పరకాల, జూలై 29, (ప్రజా జ్యోతి): పరకాల మండలంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా ఎరువుల దుకాణాలు, గోదాములని తనిఖీ చేశారు. రైతులకు కనపడే విధంగా స్టాక్ బోర్డులు, ధరల పట్టికను పరిశీలించారు...





## విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వం స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

మిగతా 8లో...

# యూరియా కొరత తీర్చాలి




**తొర్రూరు, జులై 29 ( ప్రజా జ్యోతి ):**
పంటలకు యూరియా కొరత రైతులను వేధిస్తుందని, దానిని వెంటనే తీర్చాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఏఐకేఎంఎస్ కార్యాలయంలో సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారన్నారు. అరకొరగా స్టాక్ వస్తుండటంతో దూర ప్రాంతాల నుంచి రైతులు మండల కేంద్రానికివచ్చేలోపేయూరియానిల్వలు అయిపోతున్నాయన్నారు. సహకార సంఘాలలో అరకొరగా నిల్వలు ఉండడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాగు విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. దీంతో రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం యూరియా అమ్మకం కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అవసరానికి తగిన విధంగా ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి యూరియా అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో రైతాంగ ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకన్న, బిక్షపతి, సాయిలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లతోనే పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చు

**- ప్రొఫెసర్ నారాయణ కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్**



**వరంగల్ సిటీ, జూలై 29 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము వారు సమాజ రుగ్మతలపై ముఖ్యంగా పర్యావరణహితమైన కార్యక్రమాలు చేయుటలో ముందు ఉంటదని అందులో భాగంగానే ఏవీవీ ప్రాంగణంలో సుమారు 20 మొక్కలను నాటినట్లు తెలిపారు. చెట్లను నాటడం వల్ల ముఖ్యంగా వాయు కాలుష్యాన్ని ఇతర కాలుష్యాల బారి నుండి బావి తరాలను కాపాడిన వాళ్లము అవుతామని ముఖ్యంగా భూతాపం నుండి ప్రజలను కాపాడవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ %శ్రీ%పై ఏవివి ఎన్ఎస్ఎస్ విభాగము ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై" ప్లాస్టిక్ వద్దు పర్యావరణము ముద్దు అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని అలాగే పర్యావరణంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇది పర్యావరణానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, డాక్టర్ శ్రీధర్, చండీశ్వర్, జి శ్రీనివాస్, డిగ్రీ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి శ్రీనివాస్ ,సీనియర్ వాలంటీర్లు మన్మిత ,చందన, స్వాతి ,మినిమం, స్వాతి, మీన్ను, దేవిశ్రీప్రసాద్, సాయి హర్షిత్, రాజ్ కుమార్ ,చిరంజీవి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే 2026 ఢిల్లీలో పాల్గొనే వరంగల్ గ్రూప్ ఎన్ సి సి క్యాడేట్స్ ఎంపిక పూర్తి

**- క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై**



**వరంగల్ సిటీ, జూలై 29 (ప్రజాజ్యోతి):**
ఎన్ సి సి 10 తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో పది రోజుల కంబెండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్– 6లో ఆరవ రోజు క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై ఆధ్వర్యంలో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి పర్యవేక్షణలో మంగళవారం ఉదయం యోగాసనాలు, ఫిజికల్ ఫిట్నెస్, ప్రత్యేకమైన డ్రిల్లు మరియు ప్రత్యేకమైనటువంటి కల్చర్ మరియు రిపబ్లిక్ డే 2026 ఢిల్లీలో పాల్గొనే వరంగల్ గ్రూప్ క్యాడేట్స్ ఎంపిక పూర్తి చేసినట్లు కల్నల్ ఎస్ఎస్ రామదురై తెలిపారు. ఉల్లాసం, ఉత్సాహం కోసం సాయంత్రం వాలీబాల్, కోకో పోటీలు నిర్వహించినట్లు చివరి రోజు వీరికి బహుమతులు ప్రధాన ఉంటుందని క్యాంపు కమాండెంట్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఆడమ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ , కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, సుబేదారి మేజర్ జై రామ్ సింగ్, రవీందర్, సౌరస్య, అజీత్ కదం, సందీప్, క్వాటర్ మాస్టర్ సుతారి, సందీప్ పవార్, దీపక్, సంతోష్,లెఫ్టెంట్ గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, భవాని,సంధ్య , కళ్యాణి, సూపర్నెంట్ అరుణ, కుమారస్వామి, దత్తు, సతీష్ , మహేష్ మరియు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులు

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ - 59వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో శానిటేషన్ పరిశీలన**

**- వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అవగాహన ర్యాలీ**




**వరంగల్ సిటీ, జూలై 29 (ప్రజాజ్యోతి):**
ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికఅమలులో భాగంగా నగరంలోని 59వ డివిజన్ లో మంగళవారం నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 59వ డివిజన్ లో గల ఎక్సైజ్ కాలనీ రైతు బజార్ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాలని వల్నరెబుల్ పాయింట్లలో చెత్త కనిపిస్తే జవాన్లకు పెనాల్టీ లు తప్పవని హెచ్చరించారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి రాజీవ్ కాలనీ పార్క్, కనకదుర్గ కాలనీ పార్కులను కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి అధికారులకు సూచనలు చేస్తూ పార్కులను సిబ్బంది సక్రమం గా నిర్వహించాలని, సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు క్షేత్రస్థాయిలో ఎవరైనా సానిటేషన్ ఉల్లంఘనలకు పాల్పడితే పెనాల్టీలు విధించాలని, ఎక్సైజ్ కాలనీ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్ది ఈ ప్రాంతంలో బయో డిగ్రేబుల్ ఉత్పతులకు అమ్మకానికి సంబంధించిన అవుట్ లెట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి వంద శాతం చెత్త సేకరణ చేయాలని ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించేలా చూడాలని తెలిపారు. డివిజన్ లో చెత్త లేకుండా ఎప్పటికపుడు తొలగించేలా ప్రణాళిక బద్ధంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. వంద శాతం పారిశుధ్య సిబ్బంది విధులకు హాజరు అయ్యేలా చూడాలని, యాజమాన్యాలు నిర్మాణ సంబంధ వ్యర్థాలు తొలగించకుంటే జరిమానా విధించాలని, జరిమానాలు విధించనీ జవాన్ల పైన చర్యలు తప్పవని అన్నారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి పార్కులను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని స్థానికుల ఫిర్యాదు మేరకు డివిజన్ లో ఉన్న మూడు ఖాళీ స్థలాలను పరిశీలించి వాటికి ఫెన్సింగ్ ల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, హెచ్ ఓ రమేష్, డిఈ సారంగం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

**వరంగల్ సిటీ, జూలై 29(ప్రజాజ్యోతి):**
ఎటువంటి ఆధారం లేకుండా పేదరికంలో ఓ కుటుంబానికి బాసటగా నిలిచారు సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు. నగరంలోని కాశిబుగ్గకు చెందిన గుల్లపెల్లి ఈశ్వరమ్మ వృద్ధ దంపతులు ఎటువంటి ఆధారం లేకుండా, ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ జీవనం సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు మంగళవారం ఆ వృద్ధ దంపతులకు రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపెల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు బడుగు రాము, బైరిశెట్టి కార్తీక్, గంగిడి ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న

**- పుట్టినరోజు సందర్భంగా కోటి అనే దివ్యాంగుడికి జీవనోపాధి కల్పించిన మేరుగు అశోక్**




**వరంగల్ సిటీ, జూలై 29(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శివనగర్ 35వ డివిజన్ కు చెందిన ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మేరుగు అశోక్ జన్మదినం సందర్భంగా మంగళవారం శివనగర్ ప్రాంతానికి చెందిన రెండు కాళ్లు లేని మట్ట కోటి అనే నిరుపేద నిరుద్యోగ దివ్యాంగుడికి జీవనోపాధి కల్పించుటకై టిఫిన్ సెంటర్ నడుపుకొనుటకు ఒక డబ్బాను మరియు టిఫిన్ సెంటర్ నడుపుకొనుటకు కావలసిన సామాన్లను ఉచితంగా ఇవ్వడం జరిగింది. అనంతరం మట్టకోటి మరియు వారి కుటుంబ సభ్యులు మేరుగు అశోక్ కు సహాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అలాంటి మనస్తత్వం గల మెరుగు అశోక్ ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం జిల్లాలో చాలా మంది దివ్యాంగులు ఉపాధి లేక కుటుంబాన్ని పోషించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇలాంటి వారికి జీవన ఉపాధి కల్పించుటకు జిల్లాలోని పెద్దలు వారి పుట్టిన, పెళ్లిరోజు సందర్భంగా గాని ఇదే విధంగా సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చి దివ్యాంగులకు అండగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉపాధ్యక్షులు మండల వేణుగోపాల్, గడల రమేష్, సలహాదారులు బైల గోపి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్ ,కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దీకొండ సాయిరామ్, చెన్నూరి మహేష్, ఎండి సాదిక్, శ్రీను మొదలగువారు పాల్గొన్నారు.

# వెంకటాపురం,చర్ల మధ్య ప్రధాన మార్గానికి త్వరలో మోక్షం



**వెంకటాపురం,జూలై 29 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం,చర్ల మధ్య ప్రధాన రహదారి,వంతెనలు ఇసుక లారీలు అధికలోడుతో తిరగడం వల్ల భారీ గుంతలు ఏర్పడి వివిధ పనుల మీద భద్రాచలం వెళ్లడానికి వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో రహదారిని, బ్రిడ్జిలను పరిశీలించడానికి రోడ్ల భవనాల శాఖ ఎస్.ఈ రాఘవరెడ్డి,ఈఈ సాంసింగ్,ఈడి వెంకటరమణతో కలిసి మంగళవారం మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిధి గృహంలో విలేకరులతో మాట్లాడిన ఆయన రహదారి రీ కన్స్ట్రక్షన్ కోసం రూ.44 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.పంపిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఆమోదించగానే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.ప్రస్తుతం రహదారిపై ఏర్పడ్డ గోతులను పూడ్చడానికి ప్రభుత్వం రెండు కోట్లు మంజూరు చేసిందని,తొందర్లోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి మరమ్మత్తు పనులు మొదలవుతామని తెలిపారు.మండలంలోని వీరభద్రవరం-పాలెం గ్రామాల మధ్య ఉన్న కుక్కతోగు వంతెన పై హెవీ వాహనాలు,అధికలోడు ఇసుక లారీల వల్ల వైబ్రేషన్ పెరిగిందని,40 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలను తరచూ తనిఖీలు చేస్తామని పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యువ నాయకులు బాలసాని వేణు మాట్లాడుతూ..వెంకటాపురం-భద్రాచలం మార్గంలో గోతులు అధికమవడం వల్ల గత 45 రోజులుగా బస్సు సౌకర్యం నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.నాయకుల మాటలు విన్న ఎస్.ఈ రాఘవరెడ్డి రహదారి సమస్యలపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెదలాలి

**-డిసిపి రాజమహేంద్ర నాయక్**



**జనగామ (కొడకండ్ల) జూలై 29 (ప్రజాజ్యోతి) :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెదులుతూ ఉండాలని వెస్ట్ జోన్ డిసిపి జనగామ బి. రాజమహేంద్ర నాయక్ పోలీసులకు సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా డిసిపి రాజమహేంద్ర నాయక్ మంగళవారం కొడకండ్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి పోలీస్ స్టేషన్ లోని సిబ్బందితో పరేడ్, లాఠీ డ్రిల్ చేయించి పోలీస్ స్టేషన్ లోని రికార్డులను, కేసుల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య, కొడకండ్ల ఎస్ఐ సిహెచ్ రాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ అవగాహన సదస్సు



**వరంగల్ సిటీ, జూలై 29(ప్రజాజ్యోతి):** ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజోద్ధరణకు ఆవిర్భవించినది భారత్ వికాస్ పరిషత్ అని డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని పయనీర్ పబ్లిక్ స్కూల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేని స్వచ్ఛంద సంస్థ బివిపి అని పేర్కొన్నారు. సమాజంలో విలువలను పెంపొందిస్తూ దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడమే భారత్ వికాస్ పరిషత్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ సదస్సులో భాగంగా ఇటీవల భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర శాఖ వారిచే తూర్పు తెలంగాణ కోఆర్డినేటర్ గా నియమించబడిన భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ మాజీ అధ్యక్షుడు, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గుర్రపు దామోదర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే పోటీల గురించి భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు కె సత్యనారాయణ, బి వెంకట రెడ్డి, గోవిందరాజు, రామారావు, దామోదర్, కమలా మనోహర్ వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ హడుప్పా జిల్లా అధ్యక్షుడు తక్కలపల్లి బుచ్చి బాబు, వరంగల్ నగరంలోని ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు రామచంద్ర మూర్తి, కృష్ణా రాజు, వెంకటరమణ, సంపత్ రెడ్డి, డి శంకర్, నవీన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రమణా రెడ్డి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖద్దర్ చొక్కాతో ఇందిరమ్మ పేరుకలిపి మొరం దందా

**- కలుపుకుపోతున్న అధికారులు.. ఇక అడ్డుకునేది ఎవరు**



**పర్వతగిరి, జూలై 29 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి మండల కేంద్రం పర్వతాల శివుని గుట్ట పరిసర ప్రాంతాలు ఆ శివుడి ఆశీస్సులతో పచ్చగా కళకళలాడుతుంటే ఓర్వలేని కొన్ని ఖద్దర్ చొక్కాలు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పచ్చని చెట్లను తొలగిస్తూ బంగారం లాంటి మట్టిని తరలిస్తున్నారు. ఇంద్రమ్మ ఇండ్ల పేరుతో గత 15 రోజులు యదేచ్ఛగా రాత్రి పగలు తేడా లేకుండా హిటాచి సహాయంతో గుట్టను తోడేస్తూ డంపర్ లు ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలను పోగేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రకృతి వనరులను కాపాడే అధికారులు సైతం ఖద్దర్ చొక్కాలకు సలాం కొట్టడంతో ఇంకా మమ్మల్ని ఆపేదెవరు అంటూ దర్జాగా బండరాళ్లను తొలగిస్తూ మట్టిని తొలుస్తు కాసులను ఆర్జిస్తున్నారనీ పర్వతాల శివుని దగ్గరకు వచ్చే భక్తులు విమర్శిస్తున్నారు. ఖద్దర్ చొక్కాలకు కాసుల వర్షం కురిపిస్తున్నప్పటికీ ప్రజాధనంతో వేసిన గుట్ట చుట్టూ ఉన్న రోడ్డు, పచ్చనీ ప్రకృతి ధ్వంసం అవ్వడంతో పాటు పెద్ద చెరువులోని నీటిని సైతం కలుషితం చేస్తున్నారని ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు ఓ వైపు బేసిమెంట్ల వరకు పూర్తి కావస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దందా కొనసాగడం నూతన గృహాలు కట్టే వారికి పోస్తూ అడిగితే రాజకీయ నేతల పేర్లు చెప్పడం మండల వ్యాప్తంగా పరిపాటిగా మారింది. **అర్థం కాని అధికారుల తీరు..**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎవరు దందా చేసిన అక్రమాలకు తెర లేపి పేదలను దోచుకోవాలని చూసిన ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే లు మంత్రులు సీఎం చెబుతున్న అక్రమ ఇసుక,మొరం, మట్టి దందాలకు అడ్డు అదుపు లేకుండా అవినీతి కి తెర లేపారు. ఈవిషయంలో అధికారుల తీరుపై అందరూ ఆచర్యం వ్యక్తం చేస్తున్నారు.ఈప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిస్తారా లేదా అని మండల వ్యాప్తంగా వెచ్చిస్తున్నారు.యాదవుల ఆవేదనగ్రామంలోని యాదవులు ఆనాదిగా వస్తున్న వృత్తిని నమ్ముకుంటూ జీవరాసులను కాసుకునే యాదవులు జీవాలకు పశుగ్రాసం లేకుండా మట్టి దొంగలు చెట్లను నిర్మూలం చేస్తున్నారని , ఇలా చేస్తే ఆ జీవన ఉపాధినీ కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కుండె చైతన్యకు మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు

**తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తుల అభినందనలు**



**చెన్నారావుపేట జులై 29 ( ప్రజా జ్యోతి ):** చెన్నారావు పేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కుండె చైతన్యను మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంగళవారం తెలిపారు. చైతన్య ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లక్ష్మీపురంలోని ఎంపీపీఎస్ లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. చైతన్య తను పనిచేసే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవడం, ఐదో తరగతిలో గురుకులంలో సీట్లు వచ్చేలా విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తిస్తూ చైతన్యకు మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు అందజేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. కాగా ఆగస్టు 30న హైదరాబా ద్ లో జరిగే జరిగే సమావేశంలో చైతన్యకు అవార్డు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చైతన్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడంపై తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# పలు ఆకస్మిక తనిఖీలు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**పీహెచ్సి, జెడికల్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్ర, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన**



**లింగాల గణపురం, జులై,29 (ప్రజాజ్యోతి):-** మండల కేంద్రంలోని పీహెచ్సీ ని సందర్శించి ఓ పి. అటెండెన్స్ తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించి సీజనల్ వ్యాధుల మీద రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాపిడ్ ఫీవర్ సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు సీజనల్ వ్యాధుల విషయం లో చిన్న పిల్లల కు సంబందించిన మరింత అలర్ట్ గా ఉండాలన్నారు ప్రతీ ఓ పి పేషెంట్ కి ముందస్తుగా పరీక్ష లు తప్పకుండ చేయాలన్నారు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య పరీక్ష లు జరగలన్నారుఫీవర్ సర్వే గురించి అక్కడి సిబ్బందిని అడిగి టీ హబ్ కి వెళ్లే ప్రతి శాంపుల్ కి సంబంధించి రికార్డు మైంటైన్ చేయాలని సూచించారుటీబి ముక్త్ భారత్ అభియాన్ గురించి అడిగి తెలుసుకొని. %శ-తీుం% పరీక్షలు పెంచాలని సూచించారు.డెలివరీస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అయ్యే విధంగా చూడాలని అక్కడ సిబ్బందికి సూచించారు, అలాగే సాధారణ ప్రసవాలు పెంచాలని సూచించారు. క్లిష్టతరమైన డెలివరీలను ఎం సి హెచ్ సెంటర్ కి రిఫర్ చేయాలన్నారు హెల్త్ సూపర్వైజర్ లింగాల ఘన్పూర్ గైర్హాజరు ను, తీవ్రంగా పరిగణించి అట్టి ఉద్యోగికి శోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు రోగుల ఆరోగ్యమే కాకుండా తమ ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు అలాగే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు అనంతరం జెడికల్ హై స్కూల్ ని సందర్శించారు టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు క్లాస్ ఎలా అవుతున్నాయి సిలబస్ ఎక్కడి వరకు వచ్చిందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు బాగా చదవాలని అన్ని సబ్జెక్ట్ ల మీద పట్టు సాధించాలన్నారు సమయానికి పడుకొని ఉదయం త్వరగా లేచి ఇబ్బంది గా ఉన్న సబ్జెక్ట్ లను ప్రాక్టీస్ చేయాలన్నారు మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని మెనూ ప్రకారం వండుతున్నారా లేదా అని అడిగి మంచిగా తినాలని ఆరోగ్యంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు జ్వరం లక్షణాలు ఏమైనా ముందుగా తెలిస్తే వెంటనే పీహెచ్సీకి వెళ్లాలని.. తగు వైద్యం చేపించుకోవాలన్నారుప్రతిరోజు పాఠశాలకు రావాలని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు అనంతరం అంగన్వాడీ కేంద్రానికి కలెక్టర్ వెళ్లి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు ఈరోజు ఏమేమి పెట్టారు అందరూ తిన్నారా అని అడిగి వారి సామర్థ్యాలను పరిశీలించారు అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారుగ్రామ శివారులో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్లు టంగ్ నీలి నాలిక వ్యాక్సినేషన్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు పది రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం లో.. 1,68,700 గొర్రెలకు టీకా వేయనున్నట్లు తెలిపారుషీప్ సొసైటీ కి కావలిసిన కనీస అవసరాలను తీరుస్తామన్నారు చివరగా జనగాం లోని ఆగ్రోస్ 3 ఫర్టిలైజర్ షాప్ ను సందర్శించి స్టాక్ రిజిస్టర్ అమ్మకాల రిజిస్టర్లు పరిశీలించారు ఎంత యూరియా నిల్వలు ఉన్నాయి ఎంత అమ్మారు ఇప్పటివరకు ఎంత అమ్మారు అని షాప్ యాజమని ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు యూరియా అమ్మకం వివరాలు పక్కగా ఉండాలని రైతు ఫోన్ నెంబర్ తో సహా అంత సమాచారం ఉండాలన్నారు ఈ కార్యక్రమం లో వైద్య, విద్యా, అలాగే పశు వైద్య అధికారి తదితరులు పాల్గొన్నారు.

# వెదురు బొంగు సాగుకు దరఖాస్తులు ఆహ్వానం



**మహాముత్తారం,జూలై 29. ప్రజాజ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్తగా ఈ సంవత్సరం వెదురు బొంగు సాగుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు.ఉపాధి కార్డులో కనీసం 20 రోజులు పని చేసి ఉండాలి కుటుంబంలో ఒక వ్యక్తికి 15 గుంటల పట్టా లేదా ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా కలిగియుండినవారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.60 మొక్కలు చొప్పున ఉచితంగా అందిస్తూ గుంతలు తీయుట మొక్కలు నాటుట ఉపాధిలో ఉచితం.మొక్కలు బ్రతికున్నందుకు రెండు సంవత్సరాలు సంరక్షణ కింద కూలి చెల్లించబడును.కావున దరఖాస్తుతో పాటు రైతాంగికార పత్రము, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ , ఉపాధి కార్డు జిరాక్స్ , ఆధార్ జిరాక్స్ ,బ్యాంక్ అకౌంటు జిరాక్స్, గ్రామపంచాయతీ తీర్మాలను సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు మీ గ్రామపంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించగలరని ప్రకటనలో పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి జులై 29 / ప్రజా జ్యోతి /** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాన ఝాన్సీ రాజేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రతి ఓటర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు బలోపేతం చేసి మహిళా, యువజన ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, బైరు భార్గవ్, మనమ్మ, ఎండి సలీం, కమ్మగాని నాగన్న, పెనుగొండ రమేష్, పస్నీర్ వెంకన్న, నల్ల మాస రమేష్, ఆదినారాయణ, కామారం సునీల్, ఎడవెల్లి సోమల్లయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాకారం

**గుడిసెలు లేని గృహాలే లక్ష్యం.**

**కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి**



**టేకుమట్ల జులై 29 ప్రజాజ్యోతి న్యూస్:**మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మొదటి విడత బిల్లు లబ్ధిదారులకు బ్యాంక్ లో లక్ష రూపాయలు జమ కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.పేదల సొంతింటి కలకాంగ్రెస్పార్టీతోనేసహకారంఅవుతుందనిఇల్లులేనిప్రతినిరుపేదకుఇం దిరమ్మఇండ్లుకేటాయించిగుడిసెలులేనిగృహాలనునిర్మించడమేలక్ష్యంగాము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ గృహాలు నిర్మించిందని, పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఆశ చూపి ప్రజలను మోసం చేసిందన్నారు.నిరుపేదల గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ,అన్ని గ్రామాలకు దళారుల బెడద లేకుండా ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలనుమంజూరుచేయడంజరిగిందన్నారు.దశలవారిగాఅన్నిగ్రామాలల్లోనిరుపేదలకుమంజూరు చేసి రాష్ట్రంలో గుడిసె లేనిగృహాలనుచూడడమే ముఖ్యమంత్రిరేవంత్రెడ్డిలక్ష్యంగాపనిచేస్తున్నారని అన్నారు.ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుమాట్లాడుతూ,రూపాయి ఖర్చు లేకుండా మాకు ఇల్లు లేని బాధలను అర్థం చేసుకొని నిజమైన అర్హులను ఎంపిక చేసి మా సొంత ఇంటి కల సహకారంచేస్తున్నందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి.కాంగ్రెస్ పార్టీమండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి కి ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మారం రామ్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు బండారి మల్లయ్య,మైనసదయ్య,రాజు,ఎల్మెటిరవి,సదానందం,వెరుగు దయ్య,నాకెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ సత్య శారద ముమ్మర తనిఖీలు

**- పీహెచ్‌సీల నుంచి పాఠశాలలు, చెరువుల వరకు పరిశీలన**





**నెక్కొండ, జూలై 29,(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి, ప్రభుత్వ సేవల పర్యవేక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. ప్రభుత్వ పథకాల అమలు, వైద్య సేవలు, విద్యా ప్రమాణాలు, వ్యవసాయ రంగంపై ఆమె కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పీహెచ్‌సీలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సమయపాలన పాటించాలని ఆమె స్పష్టం చేశారు.సంగెం మండలం కాపుల కనపర్తిలోని పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్, డాక్టర్లు, ఏఎన్ఎంలు ఆలస్యంగా రావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీలో కాలం చెల్లిన మందులు ఉండటాన్ని గుర్తించి, సంబంధిత డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావును ఆదేశించారు.గవిచెర్లలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే చెల్లింపులు చేయాలని సూచించారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట ఊర చెరువు, వెంకటాపూర్ పెద్ద చెరువులను తనిఖీ చేసి, వరదల పట్ల చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 3424 కు సంప్రదించాలని తెలిపారు.నెక్కొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి, ఇన్‌చార్జి టీచర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థుల భాషా సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్, నాణ్యమైన విద్య, లైబ్రరీ ఏర్పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) ద్వారా విద్యాబోధన అందించాలని ప్రధానోపాధ్యాయులు రంగారావును ఆదేశించారు. పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలు నమోదు చేసే హెల్త్ కార్డులను ఇవ్వాలని డీఎంహెచ్ఓకు సూచించారు.నెక్కొండ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జడ్పీ సీఈఓ రామి రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, నెక్కొండ తహసీల్దార్, ఎంపీడీఓలు, నెక్కొండ ఎంఈఓ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

**- స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి**

**- కమిటీని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 29 (ప్రజాజ్యోతి) :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం అని, స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలని, వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కమిటీని ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం-1994 పై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ లు వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జున రావు వివరిస్తూ జిల్లాలో 30 స్కానింగ్ సెంటర్ లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయినా, వాటిపై స్కానింగ్ ధరలు పేర్కొనక పోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. అంతేగాక స్కానింగ్ సెంటర్ లో మొదటి సారి తప్పు చేస్తే 10వేల జరిమానా తో పాటు 1సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50 వేలు జరిమానా 3 సంవత్సరం లు జైలు శిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానా తో పాటు 5సంవత్సరం లు జైలు శిక్ష ఉంటుందని తెలియజేసామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్ లపై పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘా పెంచాలన్నారు. ప్రధానంగా పాలకుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు. ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని, అనుమతి పొందాలన్నారు.గైనకాల జిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యులు స్కానింగ్ సెంటర్ లలో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి ఒక రిపోర్ట్ ఫామ్-ఎఫ్ ద్వారా ప్రతి నెల 5వ తేదీన అందజేయాలన్నారు. స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంసిహెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, టిబి ప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణకుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**-నాగదేవుని పుట్ట వద్ద దీపాలు వెలిగించిన మహిళలు**

**గణపురం ప్రజాజ్యోతి జులై 29:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు పుట్టలో పాలు పోసి నాగదేవుని ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు.



# అంబటిపల్లి లో ఘోర విషాదం

**స్కూల్ బస్ కిందపడి చిన్నారి మృతి**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 29 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామనికి చెందిన సింగనేని మల్లేష్ భాగ్య దంపతుల కూతురైన మూడు సంవత్సరాల చిన్నారి ప్రమాదవశాస్తు ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. చిన్నారి మృతితో తల్లిదండ్రుల రోదనలతో అంబటిపల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతురాలి తండ్రి సింగనేని మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కే. పవన్ కుమార్ తెలిపారు.

# ఇంటింట వైద్య సర్వే

**- ఘణపురంలో వైద్య శిబిరం**



**వాజేడు, జులై 29, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల ఘణపురం గ్రామంలో వాజేడు పిహెచ్సి వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింట వైద్య సర్వే నిర్వహించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి జ్వరం, దగ్గు, జలుబు, వివిధ వ్యాధులు ఉన్న 62 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. జ్వరం ఉన్నవారికి రక్తపూత నమూనాలను సేకరించి ఆర్డిటి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. గ్రామంలోని ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని పారబోయించి, పరిసరాలలోని మురికిగుంటలలో టిమోపాస్ మందును చల్లించారు. గర్భవతులను పరీక్షించి కాన్పు సమయంలో జాగ్రత్తగా ఉండాలని, వైద్య పరంగా ఏమైనా సమస్య ఉంటే ఆశా కార్యకర్తకు తెలపాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి కొమరం మహేందర్ మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలని, దోమతెరలను తప్పకుండా వాడాలని గ్రామస్తులకు తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది దోమ లార్వాను గుర్తించి తొట్లలోని నీటిని పారబోయాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, గ్రామంలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక

**చైర్మన్ వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ గా అలేం కృష్ణ ఎన్నిక.**



**బయ్యారం,,జులై 29. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఆదివాసీ సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బయ్యారం మండలంలోని ఆదివాసి మాజీ సర్పంచులు, ఆదివాసి సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ, ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించడం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వర్స ప్రకాష్‌ను,వైస్‌చైర్మన్‌అలేం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్ , కోఆర్డినేటర్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, కన్వీనర్స్ సనప సోమేశ్,పులుసం మనమ్మ, రమేష్,ఇరుపరాజేష్,ఇరుపశ్రీధర్,బొల్లి మల్సూర్,అలెంహరీష్‌బాబు,అలేం సాంబశివరావు,ఇర్ప రామారావు,కారం భాస్కర్,చాట్ల వెంకన్న,పరిశిక రాజు,చాట్ల సంపత్,బచ్చల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి

**- డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి.-సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- క్షేత్రస్థాయిలో గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలి-నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**- సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలి**



**బయ్యారం,జులై 29. ప్రజా జ్యోతిః**

తెలంగాణా ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలకు నియమాకం అయిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ఉమ్మడి వరంగల్ జిల్లాలకు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా.. మంగళవారం ప్రత్యేక అధికారి బయ్యారం పి.హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. హాస్పిటల్ కు అధికంగా పేషెంట్ లు వస్తున్నందున సిబ్బందిహాస్పిటల్ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. బయ్యారం పి.హెచ్.సి కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని...ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఉండాలన్నారు. ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. పాటశాలలు, సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్ధులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో నీరు నిల్వ పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో వృధా నీరు అరికట్టాలని, నీరు నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్ చేపించాలని అన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా ను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా నిలిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారన్నారు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు.స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు మున్సిపల్, పంచాయతీ,వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు గ్రామాలలో రెగ్యులర్గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు దోమల వ్యాప్తిని నివారించేందుకు,మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు.వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులపై ప్రత్యేక కార్యచరణతో అధికారులు పనిచేస్తున్నారని అదేవిధంగా వర్షాకాలం అనంతరం వచ్చే వ్యాదులపై కూడా అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుని పరామర్శించిన సోదా

**పరకాల, జూలై 29, (ప్రజా జ్యోతి):**

పరకాల మున్సిపాలిటీ జవాన్ సూదమల్ల కిషోర్ కుమారుడు జాతీయ క్రీడాకారుడు శశాంక్ ద్విచక్ర వాహన ప్రమాదానికి గురై హనుమకొండలోని అజార హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ మంగళవారం శశాంక్ ను హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి తల్లిదండ్రులకు ధైర్యాన్ని చెప్పారు.



## ఎరువుల షాపులు, గోదాముల ఆకస్మిక తనిఖీ

**ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**పరకాల, జూలై 29, (ప్రజా జ్యోతి):**

పరకాల మండలంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా ఎరువుల దుకాణాలు, గోదాములని తనిఖీ చేశారు. రైతులకు కనపడే విధంగా స్టాక్ బోర్డులు, ధరల పట్టికను పరిశీలించారు, ఎరువుల నిల్వలు, నానో యూరియా ,నానో డిఏపి నిల్వలను అడిగి తెలుసుకున్నారు. రైతులు నానో యూరియా, డిఏపి పై అవగాహన కల్పించాలని అధికారులు, డీలర్లకు సూచించారు.ఎరువులు కృత్రిమ కొరత సృష్టించిన, ఇతర ఎరువులు పురుగుమందులను లింకుపెట్టి అమ్మిన సదరు డీలరు పై చట్టపైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను సూచించారు. మాదారం సొసైటీ లో రైతులను యూరియా ధరలను మరియు ఎకరానికి ఎన్ని బస్తాలు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం యూరియా నిల్వలు మండలానికి సరిపడే విధంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులతో మాట్లాడారు. ఈ తనిఖీలలో పరకాల ఎంఏఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాంకాలి శ్రీనివాస్ ఆశయాలను కొనసాగించాలి

**– సిపిఎం రాష్ట్ర నాయకులుసూడి కృష్ణారెడ్డి**



**నర్సంపేట/ప్రజాజ్యోతిః**

నర్సంపేట మండలం ఇటికలపెల్లి గ్రామంలో అనారోగ్యం తో మరణించిన సిపిఎం మండల కమిటి సభ్యులు, ఇటికాలపెల్లి గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ మహంకాళి శ్రీనివాస్ సంతాప సభ ఇటికాలపెల్లి గ్రామంలో పార్టీ గ్రామ కార్యదర్శి కామ్రేడ్ అన్వర్ అధ్యక్షతన జరిగింది.ఈ సంతపసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతు మహంకాళి శ్రీనివాస్ చిన్న వయసులో మరణించడం వారి కుటుంబానికి కాకుండా సిపిఎం పార్టీకీ కుడా తీవ్ర నష్టమని అన్నారు. ప్రస్తుత రాజకీయ వాతావరణం లో బూర్జువా పార్టీల ప్రలోభాలకు లొంగకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ లో కొనసాగారని, గ్రామంలోని పోడు రైతులను ఏకం చేసి హక్కు పత్రాల సాదన కోసం పోరాడారని, పోడు రైతుల పై ఫారెస్ట్ అధికారుల దాడులను సిపిఎం నాయకత్వం లో తిప్పికొట్టారని అన్నారు. గ్రామంలో పేదప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై పోరాడరాని అలాంటి నాయకుడు చనిపోవడం సిపిఎం పార్టీకి తీవ్ర నష్టమని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడడమే మహంకాళి శ్రీనివాస్ కు నిజమైన నివాళి అని, మహంకాళి శ్రీనివాస్ ఆశయాల కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో సిపిఎం జిల్లకమిటి సభ్యులు కామ్రేడ్ భూక్యా సమ్మయ్య, కామ్రేడ్ కొరబోయిన కుమార స్వామి, కామ్రేడ్ హన్మకొండ శ్రీధర్, ముంజల సాయిలు,సిపిఐంల్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఈర్ల పైడి, నల్లబెల్లి మండల కార్యదర్శి కడియాల మనోహర్, కడియాల వీరచారి పార్టీ ఇతికాలపెల్లి గ్రామ నాయకులు పెండ్యాల సారయ్య, భసిక మొగిలి, వనాచారి, గోనే మల్లారెడ్డి, మూడు సుఖ్య,పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో వైద్య సమస్యలు పరిష్కరించాలని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా

**బయ్యారం, , జులై 29. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఆసుపత్రుల్లో వైద్య సమస్యలు పరిష్కరించాలని బయ్యారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించి వైద్యాధికారికి మెమొరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం మాట్లాడుతూ మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం ఆదివాసి,గిరిజన పేద ప్రజలు వుంటారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీరు కలుషితం కావడంతో విషజ్వరాలు, మలేరియా,టైఫాయిడ్ వంటి రోగాలతో బాధపడుతున్నారు.గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదు.దాంతో విపరీతంగా దోమలతోజ్వరాలబారినపడి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ వైద్యశాలలో సరైన సిబ్బంది లేకపోవడంతో గ్రామాలలో వైద్యం అందించడం లేదు.ప్రయివేట్ వైద్యం, అధిక ఫీజుల దోపిడీ వల్ల పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.ప్రభుత్వ అధికారులు పట్టీ పెట్టినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.తక్షణమే వైద్యం సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో వైద్య క్యాంపు లు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్,లక్ష్మీ నారాయణ,శేషు, పొన్నం రమేష్,నర్సయ్య, రాజేష్,వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.




## బయ్యారం మండల ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక

### చైర్మన్ వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ గా అలేం కృష్ణ ఎన్నిక.

**బయ్యారం,,జులై 29. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఆదివాసీ సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బయ్యారం మండలంలోని ఆదివాసి మాజీ సర్పంచులు, ఆదివాసి సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ, ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించడం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వర్స ప్రకాష్ను,వైస్చైర్మన్అలేం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్ , కోఆర్డినేటర్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, కన్వీనర్స్ సనప సోమేశ్,పులుసం మనమ్మ, రమేష్,ఇరుప రాజేష్,ఇరుప శ్రీధర్,బొల్లి మల్సూర్,అలెం హరీష్ బాబు,అలేం సాంబశివరావు,ఇర్ప రామారావు,కారం భాస్కర్,చాట్ల వెంకన్న,పరిశిక రాజు,చాట్ల సంపత్,బచ్చల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక



**దేవరుప్పుల జూలై 29, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండల ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా నల్ల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సమస్యలపై ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ.. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టన్నుల కొద్దీ చెత్త రోడ్లపైనే.. మరి డంపింగ్ యార్డు ఉన్నది ఎందుకో

**నర్సంపేట/జులై/ప్రజాజ్యోతి:**
నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ లో ఉన్న డంపింగ్ యాడ్ వద్ద రోడ్లపై టన్నుల కొద్ది చెత్త పేరుకుపోయి,అటు వైపు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం,పర్యవేక్షణ లోపంతో నర్సంపేట డంపింగ్ యార్డు సమీపంలో రోడ్లపై చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి కంపు కొడుతోంది.రోడ్డు పక్కన చెత్తను పడేసే ప్రదేశాల్లో చెత్తను వేస్తున్నారు.రోడ్డు పక్కన చెత్తను పడేసే ప్రదేశాలు అంటే అక్రమంగా చెత్తను పారవేసే ప్రదేశాలు. వాహనాలు సులభంగా చేరుకోవడానికి వీలుగా ఉండే నిశ్శబ్ద ప్రదేశాలు.రోడ్డు పక్కన చెత్త వేయడం వల్ల కలిగే పరిణామాల గురించి కొంతమంది మాత్రమే ఆలోచిస్తారు.అయితే, తీవ్రమైన పర్యావరణ సమస్యలు డంపింగ్తో ముడిపడి ఉన్నాయి.చెత్తలో వేసే వ్యర్థాలలో కాలుష్య కారకాలు,విష పదార్థాలు ఉండవచ్చు, ఇవి నేల ద్వారా,భూగర్భజలాలు, ఉపరితల జలాల్లోకి చొచ్చుకుపోతాయి లేదా లీచ్ అవుతాయి. అదనంగా, చెత్తను పడేసే ప్రదేశాలు ప్రజారోగ్యం,భద్రత,ఆస్తి విలువలు, సమాజ గర్వం, మొత్తం జీవన నాణ్యత గురించి ఆందోళనలను లేవనెత్తుతాయి.నేపథ్యంలో మరోవైపు మార్గం ఏర్పాటు చేసి చెత్త తరలించే ఆటోలు రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. రోడ్డు సమీపంలోనే చెత్త పారబోతను అరికట్టాల్సి ఉంది. మున్సిపల్ సిబ్బంది డంపింగ్ యార్డ్ నిర్వాహకులు నియంత్రణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



## పాలకుల విధానాలతో దివాలా తీస్తున్న రైతాంగం

### -రైతాంగ ఉద్యమాలకు ఆదర్శం కామ్రేడ్ ఓంకార్-రైతుల వ్యవసాయ రక్షణకు ఉద్యమాలే శరణ్యం

### - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్


**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
ప్రభుత్వాల విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు.ఈరోజు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని, ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు అక్కపెల్లి రమేష్ ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి కొత్తకొండ శ్యామ్ నాయకులు కొండం వీరేంద్ర స్వామి బిఆర్ఎస్ మండల నాయకులు కదారి కుమారస్వామి గ్రామ అధ్యక్షులు పెసరు సాంబ రాజ్యం బిఆర్పి నాయకులు బుర్రి సాగర్ తనుగుల శ్రీకాంత్ ఆదివాసి సంఘ నాయకులు ఆకుల కుమార్ మాజీ సర్పంచులు మొలుగూరి చంద్రమౌళి కర్నే సాంబయ్య పార్టీ నాయకులు కేశెట్టి పెద్ద సాంబయ్య ఆకుల రాజేందర్ కొప్పుల సమ్మక్క వక్కల రాజమౌళి సూరయ్య గుర్రం రవి శనిగరపు జంపయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు మంచి అలవాట్ల తోఉన్నత స్థాయికి ఎదుగుతారు

### లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య

**పాలకుర్తి జులై 29 / ప్రజా జ్యోతి /**
నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు మంచి అలవాట్లు నైపుణ్యాలతో ఉన్నత స్థాయికి ఎదుగుతారని లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య తెలిపారు. మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల దినచర్య కు డైరీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కావలసినవి నోట్ బుక్స్ టీషర్ట్స్, బ్యాగులు అందజేస్తామని తెలిపారు.
పాఠశాలప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మాట్లాడుతూ జిల్లాలో అత్యున్నత ఫలితాలతో ఎక్కువ సంఖ్య కలిగిన విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాస్ పాలకుర్తి లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# మోసంతో భూమి కొట్టేశారు

## గడ్డి మందు తాగి రైతు మృతి


నర్సంపేట/ప్రజాజ్యోతిః మోసం చేసి ఓ రైతు భూమిని అక్రమంగా పట్టా చేసుకోవడంతో సదరు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో చోటుచేసుకుంది. నర్సంపేట ఎస్సై అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం... నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామనికి చెందిన చిదురాల. వీరాస్వామి(50) అనే రైతు ఆర్థిక అవసరాల కోసం నర్సంపేటకి చెందిన విజయ్, సృజన్ అను వ్యక్తులను ఆశ్రయించాడు. వీరు పట్టణంలోని వల్లభ్ నగర్ కి చెందిన గుజ్జ. సుజాత అనే మహిళ దగ్గరకు తీసుకెళ్లారు. అనంతరం వీరస్వామి తన భార్య పేరిట ఉన్న ఎకరం 6 గుంటల భూమిని తనఖా పెడుతున్నట్లు చెప్పాడు. ఆమె దగ్గర నుండి అప్పుగా రూ.4లక్షలు వీరస్వామి తీసుకున్నాడు. ఇదిలా ఉండగా... సుజాత మోసపూరితంగా తనఖా పెట్టిన భూమిని తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. కొన్ని రోజుల అనంతరం అప్పు తీర్చడానికి వెల్దామని విజయ్, సృజన్ లను కోరడంతో భూమి సుజాతకు అప్పుడే అమ్మేశావు అని చెప్పడంతో షాక్ కి గురయ్యాడు. తనని మోసం చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నిలదీయగా వీరస్వామిపై బెదిరింపులకు దిగారు. ఈ ఘటనతో మనస్తాపానికి గురైన వీరస్వామి సోమవారం గడ్డి మందు తాగాడు. ఎంజీఎంలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్సై అరుణ్ తెలిపారు. వీరాస్వామి తమ్ముడు భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదుతో విజయ్, శృజన్, సుజాత లపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.



# జిల్లాలో క్రికెట్ అభివృద్ధి పేరుతో నిధుల దుర్వినియోగం

## సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.





Telangana State Police Department

Reception Centre Acknowledgement

| | | | |
|---|---|---|---|
| Police Station : | Subedari | District : | Warangal |
| Acknowledgment Number : | WRLU/SUB_WGLU/280725/02184 | | |
| Date & Time of Submission : | 28-07-2025 19:41 | | |
| Applicant Name : | Vijay chander Reddy Pesaru | Service Name : | Petition |
| Applicant Contact No : | 9849058054 | Sub Service : | Crime Petition |

Issue Authority

Name : BATTULA DEEPIKA

Rank : PC

Contact the Below Officers for any Assistance

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 29,(ప్రజా జ్యోతి):** సుబేదారి పోలీస్ స్టేషన్ లో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఏ)రాష్ట్ర కోశాధికారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి జయపాల్ , సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ రావు, వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్. శ్రీనివాస్ లపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో గత కొన్ని సంవత్సరాలుగా హెచ్ సి ఏ ద్వారా వరంగల్ జిల్లాలో క్రికెట్ అభివృద్ధి పేరుతో జరిగిన నిధుల దుర్వినియోగం, మోసపూరిత లావాదేవీలు, అవినీతి అంశాలపై క్రిమినల్ దర్యాప్తు జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత సాక్ష్యాధారాలు, సిఐడి నివేదికలు ఎఫ్ ఐ ఆర్ ప్రతులను కూడా పోలీసులకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, "జిల్లా క్రికెట్ అభివృద్ధికి కేటాయించిన నిధులు ఎక్కడా వినియోగించబడలేదు. ఖాతాల్లో మోసపూరితంగా చూపించి జిల్లాలో అభివృద్ధి జరుగుతుందంటూ పక్కా పథకం ప్రకారం అవినీతి జరిగిందని" ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు త్వరితగతిన విచారణ ప్రారంభించాలని కోరుతున్నారు.

# విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -ప్రభుత్వం స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి





**గణపురం ప్రజాజ్యోతి జులై 29ః**
గణపురం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ జ్యోతిబాపూలే, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల, బీసీ బాలికల వసతిగృహం, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. మొదట గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్యలడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బీసీ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, భోజనం మెనూ వివరాలను గండ్ర దంపతులు ఆర తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మధ్యాహ్న భోజనం సరిగా లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లుపనిచేయకపోవడంతో ముఖ్యంగా 200 మందికి పైగా ఉన్న విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ఒకే చోట రెండు శిలాఫలకాలు వేసిన స్థానిక ఎమ్మెల్యే కనీసం పాఠశాలలో మౌలికవసతులుకల్పించకపోవడం దారుణమన్నారు. బాలుర మరుగుదొడ్లకుకనీసంతలుపులుకూడా లేవనివిద్యార్థినివిద్యార్థులు తమసమస్యలనుఎవరికిచెప్పుకోలేనిపరిస్థితిదాపురించిందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలోనే ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. గత వారం తమ పార్టీ నాయకులు మోడల్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల పరిస్థితి పై ఆరా తీశారని స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదని దీంతో తామే మోడల్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎంతో అధ్వానంగా ఉన్నాయని పేద విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పాఠశాలల కాంప్లెక్స్ కు వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించుకోలేదని అన్నారు. రోడ్డుకు శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నాపనులుప్రారంభించలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మోడల్ పాఠశాల మరుగుదొడ్లపై స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తామే మరమ్మతులు చేపడతామని గండ్ర దంపతులు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ వివరాలు అడిగితెలుసుకున్నారు. గణపురం ఆస్పత్రిని 24 గంటల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని అదనంగా వైద్యులను సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పీ ఏసిఎస్ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య కర్కపల్లి మాజీ సర్పంచి పెంచాల రవీందర్, మాజీ ఎంపీటీసీ మందల అశోక్ రెడ్డి కొండాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం ఓధాకర్రామంచభద్రయ్య,ఆకులతిరుపతి,శ్రీపెల్లిరామణాచారి,పాసికంటి రామకృష్ణ చాడా క్రిష్ణ స్వామి, గజర్ల చింటూ,హాఫీజ్ , మంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ

## ఉత్తర నక్షత్రం సందర్భంగా అభిషేకాలు

**నర్సంపేట/ప్రజాజ్యోతిః**
నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ మంగళవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర జాతకంతో జన్మించిన నేపథ్యంలో ప్రతీ నెల వచ్చే ఉత్తర నక్షత్ర గడియలు వస్తున్న తరుణంలో నర్సంపేట శ్రీ ధర్మ శాస్త దేవాలయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత ఐదు నెలలుగా ప్రత్యేక పడిపూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్ ఆధ్వర్యంలో దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై హెూమంకార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర పడిపూజ,అభిషేకం,అన్నదాన దాతలుగా బాదం శ్రావణి రంజిత్ కుమార్,సింగరికొండ స్వరాజ్యలక్ష్మి ఉపేందర్ కుటుంబాల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా బృందం వేధ మంత్రోచ్చారణతో మహాదివ్య పడిపూజ చేపట్టారు. ముందుగా 18 కలశాల పూజలు,మెట్లపూజలుచేశారు. ఈసందర్భంగాఅయ్యప్పస్వామికినెయ్యి,తేనే,చక్కర,పంచాంత్రుతం,గంధం,విభూదితోఅష్టాభిషేకాలు, కలశాభిషేకాలు చేపట్టారు. అనంతరం పుష్పాభిషేకం చేశారు. ఈ నేపథ్యంలోపడునెట్టాంబడిపైకర్పూరజ్యోతులతోవెలిగించడంతోభక్తులుమురిసిపోయారు. కళ్యాణరాముడుసురేష్,దొడ్డవేణు,రంగనాథ్ బృందం ఆలపించిన భజన పాటలతో,భక్తుల శరణఘోషతో దేవాలయ ప్రాంగణం ఎంతగానో నారుమ్రోగింది. అనంతరం మహా అన్నప్రసాద



వితరణ కార్యక్రమాన్ని దాత సింగరికొండ స్వరాజ్యలక్ష్మి ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాధవ శంకర్ మాట్లాడుతూ వచ్చే మండల పూజల మహెూత్సవాలలో అయ్యప్పస్వామి దీక్ష చేపట్టి ఇరుముడి సమర్పించే భక్తులకు ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,దోమకుంట్ల నందయ్య గురుస్వామి, శ్రీరాం ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం, బ౹ ా వ తి ల క్ష్మీ నా రా య ణ , బ ం డా ర ు వ ల్లి చెంచారావు,పాలకుర్తిశ్రీనివాస్,వజినపెల్లిశ్రీనివాస్,దొడ్డవేణు,అనంతులరాంనారాయణ, మల్యాల రాజు,మల్యాల ప్రవీణ్, భీరం నాగిరెడ్డి, రాంచందర్, కర్ణాకర్,మండల వీరస్వామి గౌడ్,బాదం అనిల్,శ్రీనివాస్, శ్రీరాం కిరణ్,గురుస్వాములు సంజీవ రావు,బొట్ల నాగరాజు, యాదగిరి,అనిల్,ఆలయ గుమస్తా దేశి రాము అర్చకులు ఫ్రాన్స్,శివాంకిత్,ఆనంద్,తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా - వైద్య సిబ్బంది సమయపాలన పాటించాల్సిందే..
- పని వేళలు పాటించని వైద్య సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- కాపుల కనపర్తి పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారదా



సంగెం,జూలై29(ప్రజాజ్యోతి): ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని,వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు.మంగళవారం రోజున మండలంలోని కాపులకనపర్తి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను సందర్శించారు.అనంతరం డాక్టర్స్ ఏఎన్ఎం విధులకు ఆలస్యంగా రావడం పై ఆగ్రహం వ్యక్తం చేసి,పీహెచ్సీలో గడువు తీరిన మందులు ఉండడం పట్ల డాక్టర్ పై చర్యలు తీసుకోవలసిందిగా డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు ను ఆదేశించారు.ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు ఇతర సిబ్బంది నిర్ణీత పని వేళలు పాటించకపోవడంపై కలెక్టర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు,రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా,సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా వంటి అంశాల పై ఆరా తీశారు.మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని,తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని,ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తన పై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొన్ని పీహెచ్సీలలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదని వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్,మేటర్నల్ హెల్త్,నియోనేటల్ హెల్త్,అభ ఐడి మ్యాపింగ్,తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పిహెచ్ సిలు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు,మెడికల్ ఆఫీసర్ దేవేందర్,సూపర్వైజర్ ఫ్రాన్సిస్ అమ్మ,తదితరులు ఉన్నారు

# నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి (జూలై 29) నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన జిల్లా కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా భూపాలపల్లికి చెందిన కురుమిళ్ళ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన నడిగోటి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలోని నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలను ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు



శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న ఎపియం..కన్నీరుమున్నీరైనా మహిళసంఘాలు..!



సంగెం,జూలై29(ప్రజాజ్యోతి): మండలం నుండి ఉద్యోగోన్నతి పై ములుగు జిల్లాకు వెళ్తున్న ఎపియం దుంపేటి కిషన్ కు మంగళవారం రోజున శాంతి మండల సమాఖ్య ఆవరణలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు.అనంతరం వివోఏ సిసిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎపియం కిషన్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో తన అనుభూతిని అధికారులు,ఉద్యోగులతో పంచుకున్నారు.ఎంపిడిఓ రవీందర్ మాట్లాడుతూ..ఉద్యోగులకు బదిలీలు సహజమేనని అన్నారు.ఎపియం కిషన్ మహిళా సంఘాలకు అందించిన సేవలు మరువలేనివని ఎంపీఓ కొమురయ్య కొనియాడారు.మాజీ ఎంపిపి కళావతి మాట్లాడుతూ..నష్టాల్లో ఉన్న మహిళా సంఘాలను లాభాల బాటలోకి తీసుకెళ్లేందుకు ఎపియం పాత్ర కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు ఉమాదేవి,కార్యదర్శి రాధిక,కోశాధికారి రమ్యశ్రీ, ఎంపీడీవో రవీందర్,ఎంపిఓ కొమురయ్య,యుబిఐ మేనేజర్లు చందు,అనిల్,టీజిబి మేనేజర్ వెంకన్న,మండల కాంగ్రెస్ మండల పార్టీ మాధవరెడ్డి,మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి,నరహరి, వరంగల్ సొసైటీ డైరెక్టర్ నరసింహనాయక్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మాజీ ఎంపిటిసి మల్లయ్య,గ్రామ కార్యదర్శి రవీందర్,సీసీలు,ఎమ్మెన్ సిబ్బంది,వివోఏలు వివిధ గ్రామాల మహిళా సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ పిడి కౌసల్యాదేవి



రాయపర్తి జూలై 29 ప్రజా జ్యోతి వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను మంగళవారం డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి పరిశీలించి సూచనలు అందించారు. ఈ సందర్భంగారాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మరియు వాటర్ షెడ్ కార్యక్రమంలో చేపట్టిన పనులను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కౌసల్యాదేవి. పనుల పరిశీలనలో భాగంగా బురాన్ పల్లి లో పశువుల పాక, కాట్రపల్లి లొ పారమ్ పాండ్, చెక్ డ్యామ్, కొండూరు లొ ప్లాంటేషన్ పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ప్లాంటేషన్ మేనేజర్ రమేష్ ,ఈ సి ప్రవీణ్ టి ఏ లు కిషన్ రెడ్డి సందీప్ మరియు క్షేత్ర సహాయకులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు..!

-సంఘమేశ్వరుడు భక్తులను కొంగు బంగారమై కాపాడుతాడు

అర్చకుడు అప్పే నాగార్జునశర్మ



సంగెం,జూలై29(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో కొలువై ఉన్న సంఘమేశ్వరుడు భక్తులను కొంగు బంగారమై కాపాడుతాడని అర్చకుడు అప్పే నాగార్జునశర్మ తెలిపారు. శ్రావణమాసం మంగళవారం రోజున నాగులపంచమి రావడం చాలా విశేషమని,స్వామివారికి అత్యంత ప్రీతికరమైన పర్వదినమని కొనియా డారు.కాలసర్పదోష నివారణ,సంతానం,వివాహం,ఆలస్యం అయినా భక్తులకు నాగుల పంచమి నాడు అట్టి దోషం సంపూర్ణంగా నివారణ జరిగే విధంగా నాగుల పంచమి నాడు పుట్టలో పాలు పోయడం సంతా నం అయినా దంపతులు స్వామి వారి పుట్టలో జంట వెండి నాగులు వెండి పుట్టలు స్వామి నివాసం ఉండే పుట్టలో వేసి మొక్కులు చెల్లించు కుంటారు నాగసుబ్రహ్మణ్య స్వామిని భక్తితో కొలిచినవారికి తోడుగా ఉండి నీడల కాపాడుతాడని కోరిన భక్తులకు కొంగు బంగారమై కాపాడతాడని భక్తుల నమ్మకం అని తెలిపారు.శ్రీ సంఘమేశ్వరస్వామి దేవాలయంలో సంతానం కోసం వచ్చి మొక్కుకున్న భక్తులకు సంతానం అవ్వగానే వచ్చి నాగేంద్ర స్వామి విగ్రహాలను ప్రతిష్ట చేసి సంతోషాన్ని సదరు భక్తులతో పంచుకున్నట్లు అర్చకులు అప్పే నాగార్జున శర్మ తెలిపారు.

## మహిళలు పవిత్రంగా కొలిచే నాగులపంచమి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి (జూలై 29) మహిళలు అత్యంత పవిత్రంగా కొలిచే రోజు నాగుల పంచమిరోజని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డి గ్రామంలో నాగులపంచమి



పర్వదినాన్ని పురస్కరించుకొని నాగదేవత ఆలయంలో ఉన్న పుట్ట వద్ద పాలు పోయడానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి రాగ ఎమ్మెల్యే పాల్గొని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేంద్రుడి దివ్యమైన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.